

# ఏయూ లుక్స్

తెలుగు మాస పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891 - 2844000

అక్టోబర్ - 2019

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy

సంపుటి : 1 | సంచిక : 4 | పేజీలు : 4


## నూతన విద్యా విధానంపై యువత సూచనలు అందించాలి

వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూ న్యూస్,అక్టోబర్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన విద్యా విధానం ముసాయిదాపై యువత, విద్యావంతులు విలువైన సూచనలు అందించాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ రాజనీతిశాస్త్ర విభాగంలో సెంటర్ ఫర్ సోషల్ ఎక్స్‌క్లూజన్ ఇంక్లూజివ్ పాలసీ స్టడీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక రోజు సదస్సు 'ఈజ్ ద డ్రాఫ్ట్ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ఇంక్లూజివ్ ను ఆయన ప్రారంభించి,





ప్రసంగించారు. నేటి సాంకేతిక యుగంలో మార్పు ఎంతో అవసరమన్నారు. ఏకీకృత విద్యను అందించే విశ్వవిద్యాలయాలను ప్రోత్సహించాలని, ఇంటిగ్రేటెడ్ విద్య తదితర అంశాలపై విస్తృత చర్చజరగాల్సిన అవసరం ఉందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థులకు విభిన్న కోర్సులను చదివే అవకాశాన్ని కల్పిస్తున్నామన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు సైతం సైన్స్, ఆర్ట్స్ కోర్సులను అభ్యశించవచ్చున్నారు. తద్వారా వారు 20 అదనపు క్రెడిట్ పాయింట్లు సాధించడం వీలవుతుందన్నారు. వీరికి బిటెక్ హానర్స్ సర్టిఫికేట్‌ను ప్రధానం చేస్తామన్నారు. ఏపి నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంలో ఏయూలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిలిం డెవలప్‌మెంట్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనుబంధ కళాశాలకు స్వయం ప్రతిపత్తిని అందించే ప్రతిపాదనను తాము స్వాగితిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి ఉన్నత విద్య కమీషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. పాఠశాలలు, కళాశాలలపై పర్యవేక్షణ, నియంత్రణ వ్యవస్థ సాధ్యపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అమ్మఒడి, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలు రాష్ట్ర విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తున్నాయన్నారు. వీటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

2వ పేజీలో



## ఏయూలో మహాత్మాగాంధీ జయంతి అంజలి ఘటించిన వీసీ ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్,అక్టోబర్ :** మహాత్ముని ఆశయ సాధనకు ప్రతీ వ్యక్తి కృషిచేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం మహాత్మ గాంధీ 150వ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఏయూ పరిపాలనా విభాగం వద్దనున్న మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలను నేటి తరం ఆచరణలో చూపితేసే నిజమైన గాంధీజీ కలలుకన్న భారతావని సాకారం అవుతుందన్నారు. గాంధీజీ సిద్ధాంతాలు, ఆలోచనలు నేటి సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపుతాయన్నారు. గాంధీజీ అందించిన అహింస, సత్యాగ్రహం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. భారతీయ శాంతిమార్గాన్ని నేడు ప్రపంచం అనుసరిస్తూ, ఆచరిస్తోందన్నారు. సామ్యవాదం నుంచి ప్రపంచీకరణ దిశగా నేడు అడుగులు వేస్తున్నామన్నారు. ఇటువంటి సమయంలో గాంధీజీ జీవితం, ఆచరించిన సూత్రాలు ఎంతో మార్గదర్శకమన్నారు. మహనీయులను నిత్యం స్మరించుకోవాలన్నారు. భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని ఆయనకు నివాళి అర్పించారు. దేశంకోసం పనిచేసిన నాయకులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఫిట్ ఇండియా ర్యాలీని వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి ప్రారంభించారు. జాతీయ సేవా పథకం విద్యార్థులతో కలసి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం వర్సిటీలోని ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేసారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, మహాత్మగాంధీ అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.శోభశ్రీ, ప్రిన్సిపాల్స్ ఆచార్య జి.సత్యనారాయణ, ఎస్.సుమిత్ర, కె.వి రమణ మూర్తి, దూరవిద్య సంచాలకులు ఆచార్య డి.హరి ప్రకాష్, డీన్‌లు, అధికారులు, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.





## చిత్రకళా ప్రదర్శనను ప్రారంబించిన వీసీ

**ఏయూ న్యూస్,అక్టోబర్ :** ఏయూ చిత్రకళా విభాగంలో ఏర్పాటు చేసిన చిత్ర, శిల్పకళ ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. గాంధీజీ 150 జయంతిని పురస్కరించుకుని దీనిని ఏర్పాటు చేశారు. ఏయూ చిత్రకళా విభాగం విద్యార్థులు తమ సృజనతో తీర్చిదిద్దిన చిత్రాలు, శిల్పాలను వీసీ వీక్షించి, విద్యార్థుల ప్రతిభకు ముగ్ధులయ్యారు.వర్సిటీలో పనిచేస్తూ అత్యుత్తమ సేవలు అందించిన 12 మంది ఉద్యోగులకు బెస్ట్ ఎంప్లాయిస్ అవార్డులను వీసీ ప్రసాద రెడ్డి అభినందించారు.కార్యక్రమంలో రెక్టార్ ఆచార్యఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.సత్యనారాయణ, గాంధీ అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.శోభశ్రీ తదితరులు పాల్గొని ప్రసంగించారు.ఫోటో...గాంధీజీ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి తదితరులు



ఏయూలో చిత్రకళా ప్రదర్శనను తిలకిస్తున్న ఏయూ వీసీ ఆచార్య పివిజిడి. ప్రసాదరెడ్డి, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్





## సమాజ గతినిమార్చే దిశఘా సాంకేతికత

**ఏయూ న్యూస్,అక్టోబర్ :** సమాజగతిని మార్చే దిశగా సాంకేతికత మార్పులు చోటుచేసుకుంటున్నాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఉదయం పౌర గ్రంథాలయంలో న్యూ మీడియా అండ్ లాంగ్వేజ్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ శరవేగంగా మారుతున్న సాంకేతికతను కాలానుగుణంగా ఆకళింపు చేసుకుంటూ అభివృద్ధి భాగస్వామిగా మారాలని సూచించారు. భవిష్యత్తులో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐఓటి) సాంకేతిక ప్రభావవంతంగా నిలుస్తుందన్నారు. భవిష్యత్తులో న్యూ మీడియా ఆశించదగిన ప్రభావాన్ని చూపుతుందన్నారు. విభిన్న భాషలతో



అనుబంధానికి సాంకేతిక, డిజిటల్ కనెక్టివిటీ ఉపకరిస్తున్నాయన్నారు. పుస్తక రచయితలు ఆచార్య పి.బాబి వర్ధన్, ఏయూ సాఫ్ట్‌స్కిల్స్ శిక్షకుడు డాక్టర్ చల్లా క్రిష్ణవీర్ అభిశేక్ లను అభినందించారు. వర్తమాన సమాజానికి ఉపయుక్తమైన పుస్తకాన్ని రచించడం మంచి పరిణామమన్నారు. కార్యక్రమంలో రైటర్స్ అకామడి అద్యక్షుడు వి.వి రమణ మూర్తి, ఆచార్యులు డి.వి.ఆర్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి.

**నూచన విద్యావిధానంపై యువత సూచనలు అందించాలి**

వర్సిటీలో జీవన నైపుణ్యాలు(లైఫ్ స్కిల్స్) ల్యాబరేటరీని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. నేటి తరం అభివృద్ధిని కాంక్షిచే ఆలోచన వ్యవస్థను కలిగి ఉండాలన్నారు. ముందుగా యువత తమపై తాము నమ్మకం ఉంచాలన్నారు. కేంద్రం సంచాలకులు ఆచార్య పి.డి సత్యపాల్ మాట్లాడుతూ నూతన విద్యా విధానం ముసాయిదా రూపకల్పన కమిటీలో ఆచార్యులకు, ఉపాధ్యాయులకు స్థానం కల్పించక పోవడం విచారకరమన్నారు.విధానాల రూపకల్పనలో రాజకీయ ప్రభావం కనిపిస్తోందన్నారు. బ్రిటీష్ విద్యా విధానానికి పోలిన విధంగా ప్రస్తుత ముసాయిదా దర్శనమిస్తోందన్నారు.ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.సత్యనారాయణ మాట్లాడుతూ పీజీ స్థాయిలో ఆంగ్ల భాషలో బోధన ఎంతో అవసరమాన్నరు. నూతన విద్యా విధానం విద్యార్థులకు ఉపాధిని కల్పించే విధంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఆన్న వర్సిటీ ఆచార్యులు హెూస్మిన్ తిలగర్, ఆల్ ఇండియా సేవ్ ఎద్యుకేషన్ కమిటి ఏపి శాఖ రాష్ట్ర కార్యదర్శి ఎస్.గోవింద రాజులు తదితరులు ప్రసంగించారు. అనంతరం అతిథులను వీసీ ప్రసాద రెడ్డి సత్కరించారు.

## విద్యార్థులు నైపుణ్యాలను వెలికితీయాలి

**ఏయూ న్యూస్,అక్టోబర్** :విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీసే విధంగా కార్యక్రమాలను నిర్వహించాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. మంగళవారం సాయంత్రం ఏయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఇసిఇ విభాగం నిర్వహిస్తున్న రెండు రోజుల సాంకేతిక సదస్సు ' ఎలక్ట్రోబ్లిట్జ్ ' ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు సాంకేతిక, భావ నైపుణ్యాలను ప్రస్ఫుటం చేయడానికి ఇటువంటి సదస్సులు వేదికలుగా నిలుస్తాయన్నారు. విద్యార్థులు భావ ప్రకటన నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. సాధించాలనే తపన, కష్టించి పనిచేసే తత్వం కలిగి ఉంటే ఎటువంటి లక్ష్యాలనైనా సునాయాసంగా చేరుకోవడం సాధ్యపడుతుందన్నారు.అనంతరం విద్యార్థుల చిత్రకళా ప్రదర్శనను తలలకించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.ప్రమీల దేవి, విభాగాధిపతి ఆచార్య ఎస్. అరుణ, కన్వీనర్ ఎస్.గీతిక సాయిలు ప్రసంగించారు. వివిధ అంశాలలో ప్రతిభ చూపిన విద్యార్థినులకు బహుమతులను ప్రధానం చేశారు.

## అణుయుద్ధాలు వినాశనానికి దారితీస్తాయి

ఏయూన్యూస్, అక్టోబర్ : అణుయుద్ధాలు వినాశనానికి దారితీస్తాయని ఇవి ఎంతమాత్రం సమర్ధనీయం కాదని వాషింగ్టన్ డిసి లోని అమెరికన్ విశ్వవిద్యాలయం న్యూక్లియర్ స్టడీస్ ఇనిస్టిట్యూట్ సంచాలకులు ఆచార్యుడు పీటర్ కుష్నిక్ అన్నారు. సోమవారం ఉదయం ఏయూ రాజనీతిశాస్త్ర విభాగంలో విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడారు. అణ్వాయుధ రహిత ప్రపంచాన్ని నిర్మించడం ఎంతో అవసరమన్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అణ్వాయుధాలు వినియోగించడం వలన హిరోషిమా నాగసాకికి జరిగిన నష్టం కంటే అధికంగా నష్టం జరుగుతుందన్నారు. ప్రస్తుతం 14 వేలకు పైగా అణ్వాయుధాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో రాజనీతిశాస్త్ర విభాగాధిపతి ఆచార్య పేటేటి ప్రేమానందం, ఆచార్య కె.ఆర్ రజని తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆచార్య పీటర్‌ను సత్కరించారు.

## విద్యార్థులకు ఉపాధి కల్పనకు ఉపయుక్త శిక్షణ అందిస్తాం

**ఏయూన్యూస్,అక్టోబర్** :ఆంధ్ర విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలల విద్యార్థులకు ఉపాధిని కల్పించే దిశగా కృషిచేస్తామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ సెనేట్ మందిరంలో ఏయూ అనుబంధ కళాశాలల విద్యార్థులతో ఆయన సమావేవమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఇకపై ఇంజనీరింగ్ విద్యార్థులకు పరీక్షల రోజువిడిచి రోజు నిర్వహిస్తామన్నారు. పరీక్షలు జరిగిన 25 రోజుల్లో ఫలితాలను విడుదల చేస్తామన్నారు. రీ వేల్యుయేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తామన్నారు.విశ్వవిద్యాలయాన్ని విద్యార్థులు స్నేహపూర్వకంగా ఉండే దిశగా తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. త్వరలో విద్యార్థులతో వాట్సాప్ గ్రూప్‌లను ఏర్పాటు చేసి, వీటిని వర్సిటీ వీసీ సభ్యునిగా ఉంటారన్నారు. తద్వారా విద్యార్థుల సమస్యను నేరుగా తెలుసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. వీటిని సత్వరం పరిష్కరించడానికి కృషిచేస్తామన్నారు.విద్యార్థులకు ఉపాధి కల్పనకు ప్రత్యేక చర్యలుచేపట్టడం జరుగుతోందన్నారు. ప్రతీ విద్యార్థి ఉపాధిని సాధించి వర్సిటీ నుంచి వెళ్లే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే తాను స్వయంగా పరీక్షల టైం టేబుల్‌ను సిద్ధం చేసి అందించడం జరిగిందన్నారు. త్వరలో బిటెక్ హానర్స్ కోర్సును ప్రారంభించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, అకడమిక్ డీన్ కె.వెంకట రావు, ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్ రత్నం తదితరులు పాల్గొన్నారు.

## బహుముఖ ప్రగతి సాదించాలి ఏయూ వీసీ ప్రసాదరెడ్డి

**ఏయూన్యూస్,అక్టోబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం బహుముఖంగా ప్రగతి సాధించాలని వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి కాంక్షించారు. శనివారం ఉదయం ఏయూ పరీక్షల విభాగంలో నిర్వహించిన దుర్గా పూజా కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. వర్సిటీ ఉద్యోగులకు, విద్యార్థులకు సర్వ శుభాలు కలగాలని ప్రార్ధించారు. పరీక్షల కేంద్రంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలకు సాంప్రదాయ వస్త్ర ధారణలో విచ్చేసి, పూజలు జరిపారు. శక్తి స్వరూపిణి దుర్గమాత ఆశీస్సులు అందరికీ కలగాలని కాంక్షిస్తూ పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు, పరీక్షల డీన్ ఆచార్య ఎం.జగన్నాధ రావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.వి సుధాకర్ రెడ్డి, పరీక్షల విభాగం కంప్యూటర్ సెంటర్ ఇంచార్జి వి.మధు సూధన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులసంక్షేమం లక్ష్యంగా సేవలందించండి

ఏయూన్యూస్,అక్టోబర్: ఆంధ్రవిశ్వవిద్యాలయం యూజీ పరీక్షల విభాగం డీన్‌గా జర్నలిజం విభాగం ఆచార్యులు డి.వి.ఆర్ మూర్తి శుక్రవారం ఉదయం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం లక్ష్యంగా సేవలు అందించే దిశగా పనిచేయాలని సూచించారు. పరీక్షల విభాగంలో జాప్యాన్ని నియంత్రిస్తూ సత్వర, సమర్ధ సేవలు విద్యార్థులకు చేరువ చేయాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, అకడమిక్ డీన్ కె.వెంకట రావు, మీడియా రిలేషన్స్ అసోసియేట్ డీన్ ఆచార్య చల్లా రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇనుస్ట్రుమెంటేషన్‌లో సౌమ్యకు డాక్టరేట్

**ఏయూ న్యూస్,అక్టోబర్** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇనుస్ట్రుమెంటేషన్ విభాగం పరిశోధకురాలు ఇంజీటి సౌమ్యకు వర్సిటీ డాక్టరేట్ లభించింది. విభాగ ఆచార్యులు డి.వి రామకోటి రెడ్డి పర్యవేక్షణలో డెవలప్‌మెంట్ అండ్ పెరఫార్మెన్స్ అనాలసిస్ ఆఫ్ ఎడాప్టివ్ నాయిస్ కేన్సిలర్స్ ఫర్ ఆర్టిఫేక్ట్స్ రీమూవల్ ఫ్రం ఇఇజి సిగ్నల్ రికార్డింగ్స్' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది.ఇఇజి సిగ్నల్స్ నాణ్యతను పెంపొందించుటకు నూతన విధానాలను సౌమ్య అభివృద్ధి చేయడం జరిగింది. వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి మంగళవారం డాక్టరేట్ ఉత్తర్వులను సౌమ్య స్వీకరించారు. ఈ సందర్భంగా సౌమ్యను వర్సిటీ వీసీ ప్రసాద రెడ్డి



అభినందించారు. ఈ సందర్భంగా సౌమ్యను విభాగ ఆచార్యులు, పరిశోధకులు అభినందించారు.

## విద్యతో సమాజంలో గుర్తింపు, గౌరవం

ఏయూన్యూస్, అక్టోబర్ :సమాజంలో ప్రగతి, గుర్తింపు, గౌరవం సాధించడానికి విద్య ఉపయుక్తగా నిలుస్తుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అద్యక్షుడు గంట్ల శ్రీనుబాబును వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి సోమవారం ఉదయం తన కార్యాలయంలో అభినందించారు. జర్నలిస్ట్‌గా పనిచేస్తూ విశ్వవిద్యాలయం నుంచి అత్యంత ప్రాధాన్యత కలిగిన మాస్టర్ ఆఫ్ సైకాలజీ రెగ్యులర్ కోర్సును డిస్టింక్షన్‌తో పూర్తిచేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పని ఒత్తిడులు ఉన్నప్పటికీ ఉన్నత విద్యపై ఉన్న ఆసక్తితో వర్సిటీలో కోర్సును పూర్తిచేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో సైతం విద్యపై ఆసక్తిని కొనసాగిస్తూ, మరింత ఉన్నతంగా విద్యా రంగంలో ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. పాత్రికేయ వృత్తిలో ఉన్నవారికి సైకాలజీ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. నిత్యం విభిన్న వ్యక్తులతో మమేకపై పనిచేసే వృత్తి పాత్రికేయులదేనన్నారు. మానవుల సైకాలజీని తెలుసుకుంటూ, శాస్త్రీయంగా అధ్యయనం చేసే అవకాశం సైకాలజీ కోర్సు అందిస్తుందన్నారు. ఇటువంటి ప్రత్యేకతలు కలిగిన సైకాలజీ కోర్సును డిస్టింక్షన్‌లో పూర్తిచేసిన గంట్ల శ్రీనుబాబును అభినందించారు.



## ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్‌కు పతిష్టాత్మక అవార్డు

**ఏయూన్యూస్,అక్టోబర్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వి రమణ మూర్తికి ప్రతిష్టాత్మకమైన అసోసియేషన్ ఆఫ్ ఫార్మసూటికల్ టీచర్స్ ఆఫ్ ఇండియా అవార్డు లభించింది. ఇటీవల జరిగిన సంస్థ 24వ వార్షిక సమ్మేళనంలో ఆచార్య రమణమూర్తి అవార్డును స్వీకరించారు. గురువారం ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అవార్డు గ్రహీత ఆచార్య రమణమూర్తిని తన కార్యాలయంలో అభింనదించారు. జాతీయ స్థాయి అవార్డులు సాదించడం మంచి పరిణమన్నారు.

## ఆర్‌సెట్‌కు ఉపాధ్యాయులకు అర్హత పరీక్ష

**ఏయూ న్యూస్,అక్టోబర్** :ఎంఫిల్, పిహెచ్‌డి కోర్సుల్లో నిర్వహించే రాష్ట్రస్థాయి అర్హత పరీక్ష ఏపి ఆర్‌సెట్ 2019కు ఉపాధ్యాకులకు అర్హత కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఆర్‌సెట్ కన్వీనర్ ఆచార్య కె.శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. పీజీలో 55 శాతం మార్కులు కలిగి, ఐదేళ్ల వృత్తి అనుభవం కలిగిన వారు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. అర్హత కలిగిన వారు ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. సుకోవాల 2 అపరాధ రుసముతో ఈ నెల 16వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఏపిఆర్‌సెట్ ప్రవేశ పరీక్షను నవంబరు 8 నుంచి 12వ తేదీ వరకు 70 సబ్జెక్టులకు నిర్వహించడం జరుగుతుందన్నారు. వెబ్‌సైట్ నుంచి పొందవచ్చును. ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన వారికి పార్ట్‌టైం ఎంఫిఎల్, పిహెచ్‌డి కోర్సుల్లో ప్రవేశం కల్పించడం జరుగుతుందన్నారు.

## వార్డెన్స్ తో సమీక్ష నిర్వహించిన వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి

**ఏయూన్యూస్,అక్టోబర్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థుల హాస్టల్స్ నిర్వహణపై వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శుక్రవారం ఉదయం సమీక్షించారు. వర్సిటీ వార్డెన్లతో ప్రత్యేకంగా సమావేశమై సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అందించే భోజన నాణ్యతలో రాజీ పడదద్దని సూచించారు. మెస్‌లకు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. వీటిలో అవకతవకలు జరిగినట్లు తమ దృష్టికి వస్తే సంబంధిత సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని స్పష్టం చేశారు. మెస్‌లలో పనిచేసే చీఫ్ కుక్‌లు, మేనేజర్లతో మాట్లాడి వారికి తగిన సూచనలు చేశారు. విద్యార్థుల సంక్షేమం కోసం వర్సిటీ పనిచేస్తోందని, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సిబ్బందికి తెలిపారు.వర్సిటీ మెస్‌లలో భోజన నాణ్యతను నిత్యం, వార్డెన్లు, అసిస్టెంట్ వార్డెన్లు, విభాగాదిపతులు, సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ పర్యవేక్షిస్తారన్నారు. ఇకపై నిత్యం ఒక ఉన్నతాధికారి వర్సిటీ విద్యార్థులతో కలసి భోజనం చేయడం జరుగుతుందన్నారు. దీనిపై అధికారిక ఉత్తర్వులను జారీ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి సూచించిన విధంగా హాస్టల్స్‌లో వర్సిటీ ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించడం, విద్యార్థులతో కలసి భోజనం చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, వార్డెన్లు, జి.యోహాన్ బాబు, జి.వి రవీంద్రబాబు, వై.అబ్బులు, పి.సునీత, ఎన్.కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఏయూ న్యూస్,అక్టోబర్ :ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ప్రతిష్టాత్మకమైన ఇంటర్నేషనలైజేషన్ అవార్డు లభించింది. ఇటీవల ముంబాయిలో జరిగిన కార్యక్రమంలో వర్సిటీ అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు అవార్డును స్వీకరించారు. శనివారం ఉదయం



వర్సిటీ వీసీని ఆచార్య ధనుంజయ రావు మర్యాదపూర్వకంగా కలసి అవార్డును అందజేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందిస్తున్న విశ్వవిద్యాలయాలకు అందించే ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డును ఏయూ సాధించిందని వీసీకి వివరించారు. ఈ అవార్డును ఏఎఫ్ఏఐఆర్ఎస్ సంస్థ అందిచిందన్నారు. ప్రతీ సంవత్సరం ఏఎఫ్ఏఐఆర్ఎస్–ఆస్మా అవార్డులను ప్రధానం చేస్తుందన్నారు. ఇటీవల జరిగిన 3వ అంతర్జాతీయ ఆస్మా వార్షిక సమ్మేళనంలో అవార్డులను ప్రధానం చేయడం జరిగింది. ప్రణాళికాబద్దమైన కోర్సులు, కార్యక్రమాలను నిర్వహిస్తూ అంతర్జాతీయీకరణ దిశగా పయనిస్తున్న విధానాన్ని గుర్తిస్తూ విశ్వవిద్యాలయాలు, కళాశాలలకు ఈ అవార్డులను ప్రధానం చేయడం జరుగుతుంది. అంతర్జాతీయ విద్యార్థులు, విదేశీ ఆచార్యులు, అంతర్జాతీయ అవగాహంన ఒప్పందాలు, సమన్వయం, స్టూడెంట్స్, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లు నిర్వహణ వంటి అంశాలను పరిగణలోనికి తీసుకుని ఈ అవార్డును అందించడం జరిగిందన్నారు.వర్సిటీకి అవార్డుల లభించడం పట్ల వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డ హర్షం వ్యక్తం చేశారు. అవార్డులు మనపై మరింత బాధ్యతను పెంచుతాయన్నారు. భవిష్యత్తులో మరింత ప్రణాళికతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. విదేశీ విద్యార్థులు, విదేశీ ఆచార్యులను పెద్దసంఖ్యలో భవిష్యత్తులో ఏయూకు ఆహ్వానించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జియాలజిస్ట్ పాత్ర" అనే అంశంపై ఉపన్యాసం

ఏయూ న్యూస్, అక్టోబర్: రాక్ మెకానిక్స్ మరియు ఇంజినీరింగ్ జియాలజీ అధ్యయనాలలో జియాలజిస్ట్ పాత్ర" అనే అంశంపై ఉపన్యాసాన్ని అందించడానికి బెంగుళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్ .సుబ్రహ్మణ్యంను ఆంధ్రా యూనివర్సిటీ జియాలజీ విభాగం ఆహ్వానించింది. ఈ రంగాలలో నిపుణుడైన డా.డి.ఎస్.సుబ్రమణ్యం రాక్ మెకానిక్స్ మరియు ఇంజినీరింగ్ జియాలజీ రంగంలో తన అద్భుతమైన సహకారం అందించినందుకు దేశంలోనే ప్రసిద్ది చెందారు. డా.డి.ఎస్.సుబ్రహ్మణ్యం డిపార్ట్‌మెంట్‌ను సందర్శించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, ఈ డిపార్ట్‌మెంట్ పాత విద్యార్థిని అని హామీ ఇచ్చారు. జియాలజీ విద్యార్థులకు ప్రైవేట్ రంగాల్లో వివిధ ఉద్యోగాల్లో స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్‌లు, జూనియర్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ కె.సత్యనారాయణరెడ్డి, డా.శాంతారాం, డా.రాజారావు, డా.రమణ, డా.అర్జునుడు, డా.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది.

# డిగ్రీ పరీక్షల్లో బార్‌కోడింగ్ విధానం

ఏయూన్యూస్,అక్టోబర్ : ,ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఐఎస్ఓ నిపుణుల బృందం సోమవారం సందర్శించింది. ఉదయం వర్సిటీలోని పలు విభాగాలను, గ్రంధాలయాన్ని నిపుణులు బృందం పరిశీలించింది. ఐఎస్ఓ 9001-2015 సర్వేలన్స్ ఆడిట్‌లో భాగంగా వర్సిటీలో అంతర్గత నాణ్యతా ప్రమాణాలను నిపుణుల బృందం ప్రత్యక్షంగా పరిశీలించించి. లీడ్ ఆడిటర్ ఎం.జి.వి చలపతి, ఆడిటర్ గోప సురేష్‌లు వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమయ్యారు. వర్సిటీలో అంతర్గత నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడంలో గణనీయమైన ప్రగతిని చూపడం జరుగుతోందని వివరించారు. తన పరీశీలన పూర్తి సంతృప్తిని అందించిందని తెలిపారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఐక్యూఏసి సంచాలకులు ఆచార్య డి.లలిత భాస్కరి, ఆచార్య రమాసుధ, ప్రిన్సిపాల్స్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఆచార్య జి.సత్యనారాయణ, ఆచార్య ఎస్.సుమిత్ర, ఆచార్య ఎం.ప్రమీల దేవి, ఆచార్య జి.వి రమణ మూర్తి, ఆచార్య ఆర్.శివ ప్రసాద్, విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సృజనాత్మకంగా పనిచేయాలి

### ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు

ఏయూ న్యూస్, అక్టోబర్ : విద్యార్థులు సృజనాత్మకంగా పనిచేస్తూ నూతన ఆవిష్కరణలు జరపాలని ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు అన్నారు. సోమవారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ఆర్కిటెక్చర్ విభాగం విద్యార్థులు తీర్చిదిద్దిన టెన్‌సైల్ నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్కిటెక్చర్ చివరి సంవత్సరం విద్యార్థులు తమ ప్రాజెక్టులో భాగంగా నూతన ఆలోచనలో, టెన్‌సైల్ నిర్మాణాలపై ప్రాజెక్టును చేయడం పట్ల అభినందించారు. విద్యార్థులు ప్రకృతి నుంచి స్పూర్తిని పొంది, వైవిధ్యమైన నిర్మాణాలకు రూపం కల్పించాలని సూచించారు.విద్యార్థులు టెన్‌సైల్ విధానంలో నిర్మాణానికి అనువుగా తీర్చిదిద్దిన పలు నమూనాలను ఆసక్తిగా తిలకించి, నిర్మాణ శైలి, విధానాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తీర్చిదిద్దిన నమూనాలు ఎంతో బాగున్నాయని విద్యార్థులను ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత ముందుకు సాగాలని సూచించారు.సెప్ట్ వర్సిటీ, అహ్మదాబాద్ ఆచార్యులు విశాల్ వాధ్వాని మాట్లాడుతూ తక్కువ సమయంలో ఇటువంటి నిర్మాణాలను నిర్మించడం జరుగుతుందన్నారు. వైవిధ్యతను చూపడానికి ఈ నిర్మాణాలలో అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు విశ్వనాధ కుమార్, సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రాంగణంలో ప్రిన్సిపాల్ మెక్కలను నాటారు.

## వర్సిటీని సందర్శించిన ఐఎస్ఓ బృందం

ఏయూ న్యూస్, అక్టోబర్: ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఐఎస్ఓ నిపుణుల బృందం సోమవారం సందర్శించింది. ఉదయం వర్సిటీలోని పలు విభాగాలను, గ్రంధాలయాన్ని నిపుణులు బృందం పరిశీలించింది. ఐఎస్ఓ 9001-2015 సర్వేలన్స్ ఆడిట్‌లో భాగంగా వర్సిటీలో అంతర్గత నాణ్యతా ప్రమాణాలను నిపుణుల బృందం ప్రత్యక్షంగా పరిశీలించించి. లీడ్ ఆడిటర్ ఎం.జి.వి చలపతి, ఆడిటర్ గోప సురేష్‌లు వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమయ్యారు. వర్సిటీలో అంతర్గత నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడంలో గణనీయమైన ప్రగతిని చూపడం జరుగుతోందని వివరించారు. తన పరీశీలన పూర్తి సంతృప్తిని అందించిందని తెలిపారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఐక్యూఏసి సంచాలకులు ఆచార్య డి.లలిత భాస్కరి, ఆచార్య రమాసుధ, ప్రిన్సిపాల్స్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఆచార్య జి.సత్యనారాయణ, ఆచార్య ఎస్.సుమిత్ర, ఆచార్య ఎం.ప్రమీల దేవి, ఆచార్య జి.వి రమణ మూర్తి, ఆచార్య ఆర్.శివ ప్రసాద్, విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధి, సాంకేతికత లో పరస్పర సహకారం

### -సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ సభ్యులతో వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి

ఏయూన్యూస్, అక్టోబర్: రాష్ట్రంలో యువతకు అవసరమైన నైపుణ్యాలు వృద్ధిచేయడానికి అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ సభ్యులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి కోరారు. మంగళవారం ఉదయం ఏయూ సందర్శనకు విచ్చేసిన సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ డైరెక్టర్ టియో చై హెూవే నేతృత్వంలోని ఫెడరేషన్ సభ్యులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ కేవలం విశ్వవిద్యాలయం విద్యార్థులకు పరిమితం కాకుండా రాష్ట్రంలో విభిన్న రంగాలకు సమిష్టిగా మేలు చేసే విధంగా కలసి పనిచేయాలని సింగపూర్ ప్రతినిధులను ఆహ్వానించారు. ముందుగా యువతకు ఉపాధి, నైపుణ్యాలను అందించే దిశగా సింగపూర్ పరిశ్రమలు, నిపుణుల సహాకారంతో అవసరమైన శిక్షణ కల్పన, సాంకేతికతంగా ఉపయుక్తంగా నిలచే ప్రయోగశాలల అభివృద్ది చేయడం, నెలకొల్పడం జరపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాలను, ఆకాంక్షలను సాకారం చేసే దిశగా సింగపూర్‌తో కలసి పనిచేస్తామన్నారు.ఏయూకు చెందిన విద్యార్థులకు సింగపూర్‌లో ఇంటర్న్‌షిప్‌లు కల్పించడం, జెనిటిక్ ఇంజనీరింగ్, మెకట్రానిక్స్‌లో పరిశోధనల్లో సంయుక్తంగా కోర్సుల నిర్వహణ జరపాలని సూచించారు. స్మార్ట్ సిటీల అభివృద్ధికి అవసరమైన సాంకేతికతను సింగపూర్ అందిచాల్సిన అవసరం ఉందన్నారు. సింగపూర్ విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న నిపుణులైన ఆచార్యులను ఏయూలో విశిష్ట ఆచార్యులుగా ఆహ్వానిస్తున్నామన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఆకాంక్షించిన విధంగా ఆదివాసీలు, మత్స్యకారుల జీవనాన్ని మెరుగు పరచే దిశగా ఏయూ పనిచేస్తుందని, దీనిలో సింగపూర్ భాగస్వామిగా మారాలని ఆహ్వానించారు. ఉద్దానం కిడ్నీ సమస్యల పరిష్కారానికి అవసరమైన సాంకేతిక సహకారం, పరిశోధన పరంగా కలసి పనిచేయాల్సిన అవసరాన్ని సింగపూర్ ప్రతినిధులను వివరించారు.అనంతరం సింగపూర్ ప్రితినిధి బృంధం సభ్యులు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ సమక్షంలో వర్సిటీ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వర్సిటీ ప్రగతి, పరిశోధనలు జరుగుతున్న అంశాలు, విధానాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇంజనీరింగ్ కళాశాలలోని ఏయూ–ఏపిఎస్ఎస్‌డిసి–సీమెన్స్ ప్రయోగశాలలను సందర్శించారు. అక్కడ విద్యార్థులకు అందిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను ఆసక్తిగా తెలుసుకున్నారు. సీమెన్స్ కేంద్రం కన్వీనర్ ఆచార్య పి.మల్లికార్జున రావు కేంద్రం నిర్వహణ విధానాన్ని సింగపూర్ బృందానికి వివరించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, జి.సత్యనారాయణ,ఏపి ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ అడిషనల్ డైరెక్టర్‌లు చరిత్ కొండ, అపర్ణ భూమి, సింగపూర్ ప్రతినిధి బృంధం సభ్యులు మార్టిన్ యూవాన్, కుచ్ జి ఇయాన్, టియో చి హువే, విలారి టియో, ఎస్తర్ టాన్, ఇంజనీరింగ్ కళాశాల ఆచార్యులు ఏపి–ఎస్ఎస్‌డిసి–సీమెన్స్ కేంద్రం అసోసియేట్ డైరెక్టర్ ఏ.రవికుమార్, ఆచార్య షీబా రాణి, సింహాచలం, ఆచార్య కూడ నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సింగపూర్ ప్రతినిధి బృందం ఏయూ కామర్స్‌మేనేజ్‌మెంట్ విభాగం, ఏయూ చిత్రకళా విభాగాలను సందర్శించారు.

## ఏపిసెట్‌కు 34,020 మంది దరఖాస్తులు

### -20న రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశ పరీక్ష - రాష్ట్ర వ్యాప్తంగా 60 పరీక్ష కేంద్రాలు, వీసీ

ఏయూ న్యూస్, అక్టోబర్ :రాష్ట్రస్థాయి అర్హత పరీక్ష ఏపిసెట్ 2019 ప్రవేశ పరీక్ష ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్నట్లు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం ఏయూ సెనేట్ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు. ప్రవేశ పరీక్షకు 34,020 మంది దరఖాస్తు చేసారన్నారు. ఏపిసెట్‌లో 30 సబ్జెక్టులకు ప్రవేశ పరీక్ష నిర్వహించడానికి యూజీసీ అనుమతి ఇచ్చిందన్నారు. పరీక్ష విశాఖపట్నం, రాజమహేంద్ర వరం, గుంటూరు, నెల్లూరు, అనంతపురం, తిరుపతి, కడప, కర్నూలు ప్రాంతీయ కేంద్రాల పరిధిలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

34,020 మంది దరఖాస్తు...

ఏపిసెట్ 2019కు 34020 మంది దరఖాస్తు చేసారు. విశాఖ పట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలో 7805, రాజమండ్రి పరిధిలో 5259, గుంటూరు పరిధిలో 6606, నెల్లూరు పరిధిలో 1639, అనంతపురం పరిధిలో 2884, తిరుపతి పరిధిలో 3990, కడప 2235, కర్నూలు పరిధిలో 3602 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసారన్నారు.

60 పరీక్ష కేంద్రాలు...

విశాఖ పరిధిలో 14, రాజమండ్రి 6, గుంటూరు 11, నెల్లూరు 4, అనంతపురం 4, తిరుపతి 7, కడప 6, కర్నూలులో 8 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. ఈ నెల 22వ తేదీన ప్రాధమిక కీని విడుదల చేస్తామన్నారు. 24వ తేదీన సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు, సందేహాలను స్వీకరిస్తామన్నారు.

విద్యార్థులకు సూచనలు..

విద్యార్థులు ఓఎంఆర్ షీట్‌లో పొందుపరచిన హాల్‌టికెట్ నంబరు, సబ్జక్టు, పరీక్ష కేంద్రం చిరునామ, విద్యార్థి పేరు తదితర వివరాలను సరిచూసుకోవాలన్నారు. విద్యార్థులు సమాధానాలను గుర్తించడానికి నలులు, నీలం రంగు బాల్ పాయింట్ పెన్నును వినియోగించాలి. పరీక్ష ముగిసిన తరువాత ఓఎంఆర్ పత్రాన్ని పరీక్ష ఇన్విజిలేటర్‌కు అందజేయాలి. పరీక్ష రెండు పేపర్లుగా జరుగుతుంది. మెదటి పేపరు ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు, రెండవ పేపరు ఉదయం 11 నుంచి మద్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుంది. నెగిటివ్ మార్కులు లేవు.... పరీక్షకు నెగెటివ్ మార్కులు లేవు. పరీక్ష సమయానికి గంట ముందుగా అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. పరీక్ష ప్రారంభమైన తరువాత మద్యాహ్నం గం 12.45ని వరకు ఎవ్వరినీ బయటకు పంపరు. పరీక్ష కేంద్రాల లోనికి సెల్‌ఫోన్‌లు, క్యాలిక్యులేటర్లు, లాగ్ టేబుల్స్, ఎలక్ట్రానిక్ ఉపకరణాలను అనుమతించరు. దివ్యాంగుల్లో (విహెచ్) విభాగం వారికి అదనపు సమయం కేటాయించడం జరుగుతుంది.కార్యక్రమంలో ఏపిసెట్ మెంబర్ సెక్రటరీ ఆచార్య కె.శ్రీనివాస రావు, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, మీడియా రిలేషన్స్ డీన్ ఆచార్య పి.బాబి వర్ధన్, ఆచార్య కె.వెంకట సుబ్బయ్య, ఆచార్య జి.ఎం.జె రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

ఏయూ న్యూస్, అక్టోబర్ :విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రగతిని తెలుసుకుంటూ ముందుకు సాగాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం ఏయూ టిఎల్ఎన్ సభామందిరంలో నిర్వహించిన టి.ఎం రాధాకృష్ణన్ స్మారకోపన్యాసంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఆచార్య టి.ఎం.రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నూతన సాంకేతికత, మార్పులను ఆకళింపు చేసుకోవడం ఎంతో అవసరమన్నారు. శరవేగంగా సాంకేతికత మార్పులకు లోనవుతోందని దీనిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జ్ఞానాన్ని పొందడం, పంచుకోవడం ఎంతో అవసరమన్నారు. యువతకు ప్రోత్సహించే స్వభావం ఆచార్య టి.ఎం రాధాక్రిష్ణన్ సొంతమన్నారు. బయో కెమిస్ట్రీ, బయో టెక్నాలజీ విభాగాలకు ఆయన ఎనలేని సేవలు అందించారన్నారు. ఆచార్య టి.ఎం రాధాకృష్ణ సేవలను, విశ్వవిద్యాలయానికి, శాస్త్ర రంగానికి చేసిన సేవలను విశ్రాంత ఆచార్యులు శివ ప్రసాద రావు సభికులకు వివరించారు. నాలుగున్నర దశాబ్ధాలుగా ఆయన చేసిన సేవలను తెలియజేశారు. ఐఐఎస్‌సి బెంగళూరు గౌరవ ఆచార్యులు ఆచార్య పద్మనాభన్ గోవింద రాజన్ 'రీసెంట్ ట్రెండ్స్ అండ్ డెవలప్‌మెంట్స్ ఇన్ బయోకెమిస్ట్రీ అండ్ బయోటెక్నాలజీ' అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆచార్య పద్మనాభన్‌ను వర్సిటీ తరపున వీసీ సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు, విభాగాధిపతి రాధిక తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో విశ్రాంత ఆచార్యులు, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు, రాధాకృష్ణన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయండి

ఏయూ న్యూస్, అక్టోబర్ :ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులు పనిచేయాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఉదయం ఏయూ సహకారం సంఘం ప్రాంగణంలో సంస్థ వ్యవస్థాపకులు ముళ్లపూడి సుబ్బారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ నేడు వేలాది మంది ఉద్యోగులకు ఎంతో ఉపయుక్తంగా సహకార సంఘం నిలుస్తోందన్నారు. దూరదృష్టిలో ముళ్లపూడి సుబ్బారావు ఏర్పాటు చేసిన సంస్థ నేడు విస్తరించి తన సేవలను విస్తృతం చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోందన్నారు. ఉద్యోగులు సైతం ఇదే విధానంలో ప్రజలకు చేరువ అవుతూ, తమ సేవలను అందిచాలన్నారు. విశ్వవిద్యాలయం పరంగా విద్యార్థులకు విలువలతో కూడిన, ఉన్నత ఆశయాలతో మంచి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి భిన్నంగా రాజకీయ దురుద్దేశంతో విధులను సరిగా నిర్వర్తించకుండా, నిరాధారమైన,. ప్రభుత్వ వ్యతిరేకంగా వాట్సాప్ సందేశాలు కొంతమంది పంపిస్తుండటం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇటువంటి వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఇటువంటి వ్యక్తులు ఇప్పటికైనా తమ విధివిధానాలను మార్చుకుని వర్సిటీ అభివృద్ధికి కృషిచేయాలన్నారు.ప్రజల చెల్లించే పన్నుల నుంచి వేతనాలు పొందుతున్న ఉద్యోగులంతా ప్రజలు గర్వపడే విధంగా తమ విధులను నిర్వర్తించడం ఎంతో అవసరమన్నారు. సంఘం అధ్యక్షుడు డాక్టర్ పేటేటి ప్రేమానందం మాట్లాడుతూ బ్యాంకుల నుంచి రుణాలు సరిగా రాని రోజుల్లో ముళ్లపూడి సుబ్బారావు ఎంతో చొరవ తీసుకుని 1965లో సంస్థను ప్రారంభించారన్నారు. నేడు సమర్ధవంతంగా నిర్వహణ జరుపుతూ వర్సిటీ ఉద్యోగులకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందన్నారు.కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, సంస్థ డైరెక్టర్లు ఎం.తాతారావు, సి.హెచ్ లక్ష్మణ బాబు, డి.శ్రీనివాస్, ఎన్.ఎం యుగంధర్, గోవింద్, రాంబాబు, వెంకట క్రిష్ణ, దుర్గా ప్రసాద్, అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఏపిసెట్‌కు 84.6 శాతం హాజరు

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఏయూ న్యూస్, అక్టోబర్ :రాష్ట్రస్థాయి అర్హత పరీక్ష ఏపిసెట్ 2019 ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 84.60 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 34020 మంది దరఖాస్తు చేయగా, 28783 మంది హాజరు కాగా, 5237 మంది గైర్హాజరయ్యారు. మెత్తం 84.60 శాతం మంది పరీక్షకు హాజరు కాగా 15.4 శాతం మంది గైర్హాజరయ్యారు.పరీక్ష కేంద్రాలను ఏపిసెట్ చైర్మన్, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సందర్శించారు. వీసీ వెంట ఏపిసెట్ మెంబర్ సెక్రటరీ ఆచార్య కె.శ్రీనివాస రావు, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు. పరీక్ష సమర్ధవంతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం పట్ల వీసీ హర్షం వ్యక్తం చేశారు. అధికారులను అభినందించారు.

రీజినల్ కేంద్రాల వారీగా హాజరు

విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలో 7805 మంది దరఖాస్తు చేయగా 6557 మంది హాజరవగా, 1248 మంది గైర్హాజరు, రాజమహేంద్రవరం పరిధిలో 5259 మంది దరఖాస్తు చేయగా 4369 మంది హాజరై, 890 మంది గైర్హాజరయ్యారు. గుంటూరు పరిధిలో 6606 దరఖాస్తు చేయగా 5494 హాజవగా 1112 మంది గైర్హాజరయ్యారు. నెల్లూరులో 1639 మంది దరఖాస్తు చేయగా 1352 మంది హాజరై 287 మంది గైర్హాజరు, అనంతపురంలో 2884 దరఖాస్తు చేయగా 2510 హాజరవగా 374 మంది గైర్హాజరు, తిరుపతిలో 3990 దరఖాస్తు చేయగా 3399 హాజరవగా 591 మంది గైర్హాజరు, కడపలో 2235 మంది దరఖాస్తు చేయగా, 1936హాజరవగా 299 మంది గైర్హాజరవగా, కర్నూలులో 3602 మంది దరఖాస్తు చేయగా 3166 మంది హాజరుకాగా 436 మంది గైర్హాజరయ్యారు.

# పటిష్టంగా డిగ్రీ పరీక్షల నిర్వహణ

ఏయూ న్యూస్, అక్టోబర్ :ఆంధ్రవిశ్వవిద్యాలయం డిగ్రీ పరీక్షలు పటిష్టంగా జరుగుతున్నాయి. ఈ నెల 17వ తేదీ నుంచి ప్రారంభమైన పరీక్షలు విశాఖ, విజయ నగరం జిల్లాలలో ప్రశాంతంగా జరుగుతున్నాయి. పరీక్షల నిర్వహణకు పటిష్ట ప్రణాళికను వర్సిటీ అధికారులు అమలు జరుపుతున్నారు. పరీక్ష కేంద్రాలలో నిరంతర పర్యవేక్షణ, ప్రత్యేక బృందాలతో తనిఖీలు జరుపుతున్నారు. పరీక్షలు పూర్తి ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నారు. వర్సిటీ యూజీ పరీక్షల డీన్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తి మంగళవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో అబ్జర్వర్లను, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేసామన్నారు. డిగ్రీ కళాశాలల అధ్యాపకులను అబ్జర్వర్స్‌గా నియమించామని, వీరు సమర్ధవంతంగా, పారదర్శకంగా పనిచేస్తున్నారన్నారు.వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నిర్దేశించిన విధంగా పటిష్ట ప్రణాళికతో పరీక్షల నిర్వహణ జరుగుతోందన్నారు. వర్సిటీ నూతనంగా ప్రవేశ పెట్టిన బార్‌కోడింగ్‌తో కూడిన జవాబు పత్రాల పట్ల మంచి స్పందన వస్తోందన్నారు. వీటిని కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు స్వాగతిస్తున్నారన్నారు. నిబంధనలను అతిక్రమించిన ఒక కళాశాలపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విషయాన్ని ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ స్వయంగా పలుమార్లు పరీక్ష కేంద్రాలను పరిశీలించి, పరీక్షల నిర్వహణ విధానాన్ని గమనించారన్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అందరూ సహకరిస్తున్నారన్నారు. భవిష్యత్తులో పరీక్షల విధానాన్ని మరింత బలోపేతం చేస్తూ, పటిష్టం చేస్తామన్నారు.

# నవ్య ఆలోచనలతో పరిశోధనలు జరపండి

## ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి

ఏయూ న్యూస్, అక్టోబర్ : నవ్య ఆలోచనలో ప్రతిభావంతులు పనిచేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పిలుపునిచ్చారు. భారత శాస్త్ర సాంకేతిక విభాగం(డిఎస్‌టి) నిర్వహిస్తున్న మూడు రోజుల ఇన్‌స్పైర్ ఫ్యాకల్టీ రివ్యూ మీటింగ్‌ను ఆయన సోమవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పైర్ ఫ్యాకల్టీని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. నూతన ఆవిష్కరణలతో దేశాన్ని సుసంపన్నం చేయాలని కోరారు. ప్రతిభకు ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎప్పుడూ పట్టం కడుతుందన్నారు. సమాజ సమస్యను పరిశోధనాంశాలుగా స్వీకరించి వీటికి శాస్త్రీయ పరిష్కారాలను చూపాలని కోరారు. దేశంలో ప్రతిభావంతులను, పరిశోధన ఆసక్తి కలిగిన వారిని గుర్తించి డిఎస్‌టి ఇన్‌స్పైర్ ఫెలోషిప్‌లను అందించడం ముదావహమన్నారు. ఇటువంటి పథకాల వలన ప్రతిభావంతులకు అవసరమైన ఆర్ధిక ప్రోత్సాహం, పరిశోధన సహకారం ఏర్పడుతుందన్నారు.ఇన్‌స్పైర్ ఫెలోషిప్‌ను పొందిన వారు ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పనిచేయడానికి రావాలని ఆహ్వానించారు. వీరిని భవిష్యత్తులో విశ్వవిద్యాలయంలో పూర్తిస్థాయి ఆచార్యులుగా స్వీకరించడానికి ప్రభుత్వ అనుమతిని సైతం కోరతామన్నారు. మానవ వనరుల మంత్రిత్వ శాఖకు లేఖ రాసి డిఎస్‌టి ఆన్‌స్పైర్ ఫెలోషిప్ పొందిన వారిని విశ్వవిద్యాలయంలో సంబంధిత విభాగాలలో ఆచార్యులుగా స్వీకరించే వెసులుబాటు కల్పించాలని కోరడం జరుగుతుందన్నారు. వీసీ చేసిన ప్రతిపాదనకు డిఎస్‌టి అధికారులు, ఐఎన్‌ఎస్‌ఏ(ఇన్సా) శాస్త్రవేత్తలు, ఇన్‌స్పైర్ ఫెలోషిప్‌లు సాధించిన వారి నుంచి అపూర్వ స్పందన వచ్చింది. తమ కరతాళధ్వనులతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.డిఎస్‌టి కార్యదర్శి అశుతోష్ శర్మ స్కైప్ మాధ్యమం ద్వారా ప్రసంగించారు. సృజనాత్మక ఆలోచనలతో పనిచేయాలని ఇన్‌స్పైర్ ఫెలోషిప్‌లు సాధించిన వారికి కోరారు.భవిష్యత్తులో దేశంలోని అత్యుత్తమ సంస్థల్లో ఉపాధిని సాధించే దిశగా సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమం సమన్వయకర్త ఏయూ అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల విభాగం డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు మాట్లాడుతూ మూడు రోజుల సదస్సుకు 240 ఇన్‌స్పైర్ ఫెలోషిప్ పొందిన వారు హాజరయ్యారన్నారు. 8 శాస్త్రాలలో 70కిపైగా ఐఎన్‌ఎస్‌ఏ(ఇన్సా) శాస్త్ర వేత్తలు హాజర వుతున్నారన్నారు. డిఎస్‌టి ప్రతి ష్టాత్మక కార్యక్రమ బాధ్యతను ఏయూకు అప్పగించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. భవి ష్యత్తులో సైతం డిఎస్‌టి అప్పగించే మరిన్ని బాధ్యతలను స్వీకరించడానికి తాము సిద్దంగా ఉన్నామమన్నారు.కార్యక్రమంలో డిఎస్‌టి సలహాదారు, ఇన్‌స్పైర్ విభాగాధిపతి డాక్టర్ ప్రవీణ్ ఆస్థాన, శాస్త్రవేత్త డాక్టర్ బిపిన్ జోషి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో దేశం నలుమూల నుంచి విచ్చేసిన శాస్త్రవేత్తలు, ఇన్‌స్పైర్ ఫెలోషిప్ గ్రహీతలు పాల్గొన్నారు.

# పీజీ పరీక్షల డీన్‌గా రవీంద్రబాబు

## అభినందించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి

ఏయూ న్యూస్, అక్టోబర్ :ఆంధ్రవిశ్వవిద్యాలయం పీజీ పరీక్షల డీన్‌గా ఏయూ గణిత శాస్త్ర విభాగ ఆచార్యులు జి.వి రవీంద్ర బాబు నియమితులయ్యారు. మంగళవారం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ నుంచి రవీంద్రబాబు ఉత్తర్వులను స్వీకరించారు. పీజీ పరీక్షలు, ప్రొఫెషనల్ కోర్సుల డీన్‌గా ఆచార్య రవీంద్రబాబు పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ, ఫలితాల విడుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు సత్వరం, సకాలంలో ఫలితాలను అందించడం ఎంతో ప్రధానమన్నారు. ఈ దిశగా ఉద్యోగులతో సమన్వయం చేస్తూ సమర్ధవంతమైన సేవలను వర్సిటీకి అందించాలని సూచించారు.

# పతీ పార్లమెంట్ నియోజకవర్గానికి నైపుణ్యాభివృద్ధి కేంద్రం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఒక నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఏపిస్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా మధుసూధన్ రెడ్డి తెలిపారు. బుధవారం మద్యాహ్నం ఆయన ఏయూను సందర్శించారు. ముందుగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో ఆయన కార్యాలయంలో ఆత్మీయంగా సమావేశమయ్యారు. వర్సిటీలో చేపడుతున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, సిఎస్ఆర్‌లో భాగంగా వివిధ సంస్థలతో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలను వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి వివరించారు ఏడాదికి వెయ్యి మంది మత్స్యకారులకు నైపుణ్య శిక్షణ అందిస్తూ తత్సంబంధ పరిశ్రమల్లో ఉపాధిని కల్పించడానికి అందించే దిశగా చేస్తున్న కార్యక్రమాలను ఏపిఎస్ఎస్‌డిసి చైర్మన్ చల్లా మధుసూధన్ రెడ్డికి వివరించారు. ఏపిఎస్ఎస్‌డిసి చేపట్టనున్న ఎన్‌ఎఫ్‌డిసి కోర్సులకు అవసరమైన ప్రాంగణాన్ని ఏర్పాటు చేయడానికి ఏయూ సిద్దంగా ఉందని చైర్మన్‌కు వివరించారు. ఏపిఎస్ఎస్‌డిసి చైర్మన్ చల్లా మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసే నైపుణ్యాభివృద్ధి కేంద్రాలలో తొలి దశలో 12 కోర్సులను అందించే ప్రతిపాదన ఉందన్నారు. రెండో దశలో వీటిని 25కు పెంపుదల చేస్తామన్నారు. రెండు దశల్లో ఒక్కో కేంద్రాన్ని సుమారు రూ 10 కోట్లు వ్యయంతో అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి చేపట్టవలసిన కార్యక్రమాలపై పూర్తి నివేదికను సిద్ధం చేసామని తెలిపారు. రెండు రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి సమీక్ష జరపనున్నారని, ఈ సమావేశం అనంతరం పూర్తిస్థాయిలో కార్యక్రమాల నిర్వహణ సాకారం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చే సూచనలు, ఆదేశాలు అనుసరించి కార్యాచరణ రూపొందించి అమలు జరుపుతామన్నారు.